ప్రజాశక్తి
సోమవారం 14 ఏప్రిల్ 2025



కోడూరు తీరంలో సందడే సందడి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని కోడూరు సముద్ర తీరంలో ఆదివారం సందడి వాతావరణం ఏర్పడింది. ఓ వైపు క్రైస్తవులకు సంబంధించి మట్టల ఆదివారం పర్వదినం, మరో వైపు ఆదివారం సెలవు దినం వెరసి జిల్లాలోని ఏ విధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు కోడూరు తీరానికి వచ్చారు. మట్టల ఆదివారం పర్వ దినాన్ని పురస్కరించుకొని తీరంలో వెలిసిన శ్రీ వేలాం గణి మాత ఆలయాన్ని సందర్శించేందుకు కుల మతాల కతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం జరి గింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు సంభవించకుండా తీరం వెంబడి ఎస్ఐ వీరేంద్ర బాబు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గతంలో సంభవించిన ప్రమాదాల దృష్ట్యా పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. సముద్రంలో లోతుకు వెళ్లకుండా విజిల్ వేస్తూ ప్రజలను హెచ్చరించారు అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలతో కో దూరు తీరం కలకలలాడింది. ఏదేమైనా మట్టల ఆదివారం, సెలవు దినాన్ని పురస్కరించుకొని తరలొచ్చిన అశేష జనవాహినితో కోడూరు తీరం కిక్కిరిసిపోయింది.

అందరికీ అందుబాటులోకి వైద్యం

-డాక్టరు ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ డాక్టరు ఎన్.వి.సుధీర్‌కుమార్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలో అన్ని స్థాయిల్లో ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపించాలన్న ఆకాంక్షతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకం (పిఎంజెఎవై)ని ప్రారంభించారు. ఈ పథకంలో ఏడాదికి రూ.5 లక్షల విలువ చేసే వైద్యసేవలను ఉచితంగా పొందవచ్చు. అటువంటి పథకం జిల్లాలో అమలు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో డాక్టరు ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ డాక్టరు ఎన్.వి.సుధీర్‌కుమార్ మాటల్లో..

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటి.ఈ పథకాన్ని ఏప్పుడు ప్రవేశపెట్టారు.ఎవరెవరు ఈ పథకం ద్వారా లబ్ధిపొందగలరు. ఈ కార్డును ఏ విధంగా ప్రజలు పొందగలరు. కార్డు హోల్డర్లకు ఎలాంటి ప్రయోజనమూ కలుగుతుంది..?

జవాబు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ పథకం 2018న సెప్టెంబరు 23వ తేదీన ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం చూపిం చాలని, వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఈ పథకం ముఖ్య లక్ష్యం. ఆర్థిక స్థితితో ఎటువంటి సంబంధమూ లేకుండా 70 ఏళ్లు వయస్సు పైబడిన ప్రతి సీనియర్ సిటిజన్ ఈ పథకంలో ఏడాదికి రూ.5 లక్షల విలువ చేసే వైద్యసేవలను ఉచితంగా పొందవచ్చు. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న వారు అనర్హులు. సమీపంలోని సచివాలయం నుంచి కాని, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారు ఇంటర్‌నెట్ ఆధారంగా డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. పిఎంజెఏవై. జిఒవి.ఇన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

ప్రశ్న. ఈ పథకంలో ఏయే వైద్యశాలల నుంచి వైద్య ఆరోగ్యసేవలు పొందవచ్చు. కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యచికిత్సలు పొందేందుకు అవకాశం ఉందా. కుటుంబంలో ఎంత మంది ఈ పథకంలో వైద్యసేవలు పొందవచ్చు . ఎన్ని లక్షల రూపాయల వరకు అవకాశం ఉంటుంది..?

జవాబు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకంలో వైద్యసేవలం దించేందుకు దేశం మొత్తమ్మీద ఇప్పటి వరకు 29,648 వైద్యశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. 12,696 కార్పొరేట్ వైద్యశాల యాజమాన్యాలు సైతం తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నాయి. ప్రతేడాది ఒకొక్క కుటుంబానికి రూ. 5 లక్షల వరకు ఉచింతంగా వైద్యసేవలు పొంద వచ్చు. లబ్ధిదారులను సామాజిక, ఆర్థిక పరిస్థితులను బట్టి ఎంపిక చేస్తారు. ఒకే కుటుంబంలో ఒకరి కన్నా ఎక్కువ మంది అనారోగ్యానికి గురై ఉన్నా ఈ పథకంలో రూ.5 లక్షల వరకు వైద్యసేవలు పొందవచ్చు.

ప్రశ్న. జిల్లాలో ఇప్పటి వరకు ఎంత మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. పేర్లు నమోదు చేసుకొనే సమయంలో ఏమైన సమస్యలు ఏర్పడితే , వాటికి పరిష్కారం చూపించేందుకు టోల్‌ఫ్రీ నెంబర్లు ఏమైనా ఉన్నాయా..?

జవాబు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకంలో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 849 మంది ప్రయత్నించారు. 782 మందికి ఈ కార్డులు పొందేందుకు అర్హత సాధించారు. 67 మంది పలు కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయి. పేర్లను నమోదు చేసుకునే సమయంలో ఏదైన సమస్యలు ఎదురైతే పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 8525 సంప్రదించాలి. ఈ పథకంలో 1949 రకాల వ్యాధులకు కార్డు హోల్డర్లు వైద్యసేవలు పొందవచ్చు. పేర్లను నమోదు చేసుకొనే సమయంలో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఇటీవల కాలంలో తీయించుకున్న రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, మొబైల్ నెంబర్, ఇమెయిల్ ఐడి కి సంబంధించిన సమాచారం అందజేయాల్సి ఉంటుంది.



అభినందిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఇంటర్మీడియట్ విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని నారాయణ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన షేక్ రైజా 990/1000, ఎం శరణ్య 989/1000, బి.గీతిక 989/1000 విద్యార్థులను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి సుధాకర్ నాయుడు, డీన్ ఎం. శ్రీనివాసుల నాయుడు, షేక్ సుభాని, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు : నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం రద్దు అయింది. ప్రజలు గమనించగలరని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



అభినందిస్తున్న రామారావు

'సాయిబాబా' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు: జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కందుకూరు సాయిబాబా ఐఐటి,జేఈఈ మెడికల్ అకాడమీ విజయభేరి మోగించిదని కళాశాల చైర్మన్ గొర్రెపాటి రామారావు తెలిపారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జూనియర్ ఎంపీసి విభాగంలో 470 కి 465 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిన మహాదేవ నాయుడు విద్యార్థిని కళాశాల చైర్మన్ గొర్రెపాటి రామారావు, కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాసులు అధ్యాపక బృందం అభినందించారు. 460 పైగా సాధించిన మా విద్యార్థులు ఆరుగురు 400 పైగా సాధించిన మా విద్యార్థిని విద్యార్థులు 46 మంది వీరందరికీ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-ముత్తుకూరు

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల ముత్తుకూరు మండల జనరల్ బాడీ సమావేశం గడ్డం అంకయ్య అధ్యక్షతన శ్రామిక భవన్ ముత్తుకూరులో జరిగింది.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిధ విభాగాలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులు దళితులు, గిరిజన కుటుంబాలకు చెందినవారు. వీరు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వీరి పనిని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించొద్దని హైకోర్టు ఆర్డర్ ఇచ్చిన దానిని అమలు జరగడం లేదన్నారు. ఒక్కోసారి నాలుగు నుండి 12 నెలల బకాయిలు పెడుతున్నారని తెలిపారు. నిత్యావసర ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పి ఎఫ్, ఈ ఎస్ ఐ అమలు కోసం ప్రభుత్వం జారీ చేసిన 137, 142 జీఓలు అమలు చేయడం లేదన్నారు. టెండర్లతో నిమిత్తం లేకుండా విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. పంచాయతీలు పరిసరాల పరిశుభ్రత గురించి కూటమి ప్రభుత్వం గొప్పగా చెబుతుం దన్నారు. అందులో భాగమైన పంచా యతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడుగురితో ముత్తుకూరు మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా టి రామయ్య, బి ఆనందరావు, కోశాధికారిగా మురళిని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, కె. పెంచల నరసయ్య, గడ్డ అంకయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ 10 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం అనివేటి మండపం నిర్మాణానికి కీర్తిశేషులు గుత్తా వెంకట నరసింహం, కీర్తిశేషులు దివి ప్రణీత్ చౌదరి జ్ఞాపకార్థం దప్పలంపాడు గ్రామమునకుచెందిన చెరుకూరి రమేష్ బాబు,భార్య అనిత 10 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకట రెడ్డి, ఆవుల మాధవరావులకి ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అందజేశారు.ఇలాంటి విరాళాలు మరి కొంతమంది దాతలు ఇవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

గుడ్లూరులో ఈదురు గాలులు..

ప్రజాశక్తి-గుడ్లూరు: సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆకాశంలో మేఘాలు లేచి ఈదురు గాలులు ఎడతెగక విసరడంతో ఆరబోసిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా ఉండేందుకు వడ్ల రాసులు పై పట్టలు కప్పేందుకు రైతులు పరుగులు తీశారు. గుడ్లూరులోని శివాలయం దగ్గర రైతులు ధాన్యం రాశులు పోసి దళారులకి అమ్ముకునేందుకు ప్రతిరోజూ బస్తాలు నింపి లోడ్ చేసి పంపిస్తున్నారు. ఈ దశలో రేపటి కోసం పోసిన ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా ఉండేందుకు పట్టలు కప్పేందుకు పరుగులు తీశారు. కొంతమంది రైతులు పొలాల్లోకి పరుగులు తీశారు. మరోవైపు మామిడికాయలు కూడా రాలడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకు మండిన ఎండలు ఒకసారి గా మారిపోయి మబ్బులు పట్టి ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు పడ్డాయి. బాగా మేఘాలు దట్టంగా పట్టడంతో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు గ్రహించిన రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు

ఉత్సాహంగా మట్టల ఆదివారం.

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణం సంతోష్ నగర్ లోని విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం రోజు లోక రక్షకుడు క్రీస్తు యేసును ఘనపరుస్తూ , చిన్నపిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ మట్టలను చేత పట్టుకుని వీధులలో దేవుని సువార్తను ప్రకటిస్తూ పట్టణంలోని వీధులలో తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఏ ప్రతాప్, చైర్మన్ చదలవాడ నాగభూషణం, సెక్రెటరీ సహజనందం, జయరావు,కోటేశ్వరరావు, పీటర్, నాగరాజు ,సింగయ్య, సండే స్కూల్ టీచర్ మెర్సీ మహిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : క్రైస్తవులు మట్టల ఆదివారం పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఫెలోషిప్ ఆఫ్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థల చైర్మన్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయేల్ పర్యవేక్షణలో మట్టల ఆదివారం వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్యంగా తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం సెంటర్లో గల క్రైస్తవ ఆ రాధన మందిరం (ప్రకాశించు దీపం) యూత్ ఆధ్వర్యం లో చిన్నారులు వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపు ని ర్వహించారు. ఇదేవిధంగా మండలం లోని అన్ని చర్చిలలో ఘనంగా మట్టల ఆదివారం వేడు కలు జరిగాయి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-నెల్లూరు : వేణుగోపాల స్వామి రథోత్సవం సంద ర్భంగా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూలపేట లోని వేణుగోపాల స్వామి రథోత్సవం కారణంగా కొండదిబ్బ, అలంకార్ సెంటర్, బ్రాహ్మణ వీధి, రాజావారి వీధి, శివాలయం సెంటర్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. స్టోన్ హౌస్ పేట లోని రామాలయం రథోత్సవం కారణంగా శివాలయం వీధి, రేబాల వారి వీధి, పప్పుల వీధి, తడికల బజార్, ఎన్ డి ఆర్ లేఔట్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. వినియోగ దారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు తమ్ముళ్ల మధ్య "లేబర్" వార్..!

-కంపెనీకి తాళం వేసేందుకు రంగం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఓ రొయ్యల పాలనా సంస్థ (హేచరి)లో లేబర్ సప్లయ్ కాం ట్రాక్ట్ విషయంలో తెలుగు తమ్ముళ్ల మధ్య కొద్ది రోజులుగా కోల్డ్ వార్ నడుస్తూ వస్తోంది. ఈ వార్ కాస్త ముదరడంతో ఓ గ్రూపు తమ్ముళ్లు హేచరికి తాళం వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. వివరాల్లోకి వెళి తే..తోటపల్లిగూడూరు మండలం, కోడూరు పంచాయతీ బకింగ్ హాం కాలువ సమీపంలోని సీపీ హేచరిలో లేబర్ కాంట్రాక్ట్‌కు యాజమాన్యం ప్రకటన విడుదల చేసింది. ఈ హేచరిలో రొయ్యలు ప్రాసెసింగ్, తదితర పనులు చేసేందుకు ప్రతి రోజూ 80 నుంచి 100 మంది వరకు అవసరం. హేచరి తమ గ్రామానికి దగ్గరఉ న్న నేపథ్యంలో ఈ కాంట్రాక్ట్ ను దక్కించు కొనేందుకు కొత్తపట్ట పుపాలెం గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు ప్రయ త్నాలు చేస్తున్నారు. స్థానిక తెలుగు తమ్ముళ్ల కు తెలియకుండా హేచరి మేనేజ్మెంట్ ను సంప్రదించి ఈ లేబర్ కాంట్రాక్ట్ ను కోడూరు (చెన్నపల్లిపాలెం) గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఒకరు దక్కించుకోవడం జరి గింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు అటు హేచరి యాజమాన్యం, ఇటు టీడీపీ నాయకుడిపై ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హేచరికి తాళం వేసేందుకు తమ్ముళ్లు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 12 వ తేదీ హేచరి వద్ద తెలుగు తమ్ముళ్లు గొడవకు దిగారు. ఏదేమైనా లేబ ర్ కాంట్రాక్ట్ పై తమ్ముళ్లు, టీడీపీ నేత మధ్య నెలకొన్న కోల్డ్ వార్ గురించి మండలంలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మల్లికార్జున్

ప్రజాశక్తి -నెల్లూరు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఇసనాకుల మల్లికార్జున్ ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు ఓబులం ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రస్థాయిలో జిల్లా జర్నలిస్టుల కోసం క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల్లో ఉన్న క్రీడ నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు స్పోర్ట్స్ పై ఆసక్తి కలిగిన విలేకరులు ముందుకు రావాలని కోరారు. స్పోర్ట్స్ పై ఆసక్తిగల జర్నలిస్టులకు జిల్లా కమిటీలో స్థానం కల్పిస్తామని చెప్పారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -నెల్లూరు: ప్రముఖ సంఘసంస్కర్త డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన జి ఎన్ టి రోడ్డులో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజా సేవ కోసమే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. వేసవి తాపానికి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని పాదాచారులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటాం అన్నారు.ఇది మా నాయకుడు పవన్ కళ్యాణ్ చూపిన బాట అని వ్యాఖ్యానించారు. నిస్వార్థ సేవ చేయడమే మా లక్ష్యం అని నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ఎలాంటి కార్యక్రమాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో మాపై చూపిన ప్రేమ అభిమానాలు ఎన్నటికీ మరువలేమన్నారు. కార్యక్రమంలో గునుకుల కిషోర్,పి చంద్రశేఖరెడ్డి, ఆఫీస్ ఇన్‌ఛార్జి జమీర్, సుధామాధవ్, అనుదీప్ రెడ్డి, ఖరీం, వెంకట్ తాల్లూరి, వీరమహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.చంద్ర శేఖర్

పెండింగ్ బకాయిలు సాధించుకుందాం

ప్రజాశక్తి -నెల్లూరు : రాష్ట్రంలో ఏ పి జే ఏ సి తో కలసి మన సంఘం పని చేస్తుందని ప్రభుత్వం నుంచి మనకు రావాల్సిన పెండింగ్ బకాయిలు అన్ని జే ఏ సి ఆధ్వర్యంలో సాధించుకుంటామని నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఏ పి ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ భవనంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర సెక్రటియేట్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు.జిల్లా నాయకత్వం జిల్లా జే ఏ సి నాయకత్వంతో కలిసి పని చేయాలని జే ఏ సి ఎటువంటి పిలుపు ఇచ్చినా మీరంతా కలసి పని చేయాలన్నారు. జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగుల సభ్యత్వం పెంచాలని అదేవిధంగా త్వరలో అన్ని తాలూకాల ఎన్నికలు పూర్తి చేసి జిల్లా ఎన్నికలు జరిపి రాష్ట్ర ఎన్నికలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ జిల్లా జే ఏ సి చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు, జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ, నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణా రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు సందీప్ చక్రవర్తి, కార్యదర్శి సాగర్ రాష్ట్రగౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వివిఎస్ సాయిరాం, ప్రధాన కార్యదర్శి కె. సుబ్బానారాయణ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు డాక్టర్ బా బా సాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఆదివారం 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరం ప్రవేశ అర్హత పరీక్ష నిర్వహించారు. ఉదయం ని ర్వహించిన ఐదవ తరగతి ప్రవేశ అర్హత పరీక్షకు మొత్తం 124 మందికిగాను 106 మంది బాలికలు హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం ప్రవేశ అర్హత పరీక్షకు 286 మందికి గాను 196 మంది బాల బాలికలు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు. ఎటువంటి అ వాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఈ ప్రవే శ పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ప్రవేశ పరీక్షకు వచ్చి న వారికి గురుకులం సిబ్బంది అన్ని వసతులు సమకూ ర్చింది.

జోరుగా 'మామిడి' మారు బేరాలు..!

చేతులు మారుతున్న ఫలసాయం

ప్రజాశక్తి-కందుకూరు

మామిడి ఫలసాయంపై జోరుగా బేరాలు సాగుతున్నాయి. పంట దిగుబడి నామమాత్రంగా ఉండడంతో మరికొందరు వ్యాపారులు ఫల సాయం కొనుగోలుకు పోటీ పడుతున్నారు. కందుకూరు నియోజకవర్గం లో మామిడి తోటల ఫలసాయాన్ని పూతల రాక మునిపే కౌవులు వ్యాపారులు కొనుగోలు చేస్తారు. కేవలం ఐదు శాతం తోటలను మాత్రమే రైతులు వద్ద మిగిలి ఉన్నాయి. ఈసారి మామిడి పంట దిగుబడి 30 శాతం లోపే ఉండడంతో ఫలసాయానికి గిరాకీ పెరిగింది. కొందరు బడా వ్యాపారులు మరికొందరు పెద్ద ఎత్తున చిల్లర వ్యాపారం చేసే వ్యాపారులు కౌవులు వ్యాపారుల నుంచి తోటల ఫల సాయం ఇప్పుడే కొనుగోలు చేసేందుకు రంగంలోకి దిగారు. ప్రత్యేకించి ఒంగోలు వంటి పట్టణాలలో పెద్ద ఎత్తున వీదులలో మామిడి పంటను విక్రయించే ఇనమనమెళూరు గ్రామాల వ్యాపారులు తమ వ్యాపారం కోసం తోటల ఫలసాయాన్ని కొనుగోలు చేయడంలో పోటీ పడుతున్నారు. ఒంగోలు పట్టణంలో వందలాది టన్నుల మామిడి పండ్లను వీధుల్లో విక్రయించే ఇనమనమెళూరు ప్రాంత వ్యాపారులు ముందుగానే కృష్ణాజిల్లా తో పాటు కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు ,గుడ్లూరు మండలాల్లోని తోటల ఫలసాయాన్ని రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. అయితే ఆ వ్యాపారులు కొనుగోలు చేసిన 90శాతం మామిడి తోటల్లో పంట దిగుబడి నామమాత్రంగా ఉండడంతో తమ వీధి వ్యాపారం కోసం ఇప్పుడు ఓ మోస్తరగా కాయలు కాసిన మామిడి తోటల ఫల సాయం కొనుగోలుకు రంగంలోకి దిగారు. మామిడి తోటల వ్యాపారాన్ని ప్రధాన వృత్తిగా ఎంచుకున్న కొందరు బడా వ్యాపారుల సైతం ఇప్పుడు ఇతర తోటల ఫసాయం కొనుగోలుకు ముందుకు వచ్చారు. దీంతో మామిడి ఫలసాయం ఓ మోస్తరగాను, కాస్త దండిగానూ కాయలు ఉన్న తోటలకు గిరాకీగా పెరిగింది. ఈ మారు బేరం వ్యాపారాలు తోటలోని ఫల సాయాన్ని టన్నుల్లో లెక్కించి కొనుగోలు సాగిస్తున్నారు. కేవలం బంగినపల్లి మామిళ్ళ లెక్కల పైనే ఆధారపడి కొనుగోలు చేస్తున్నారు. ఫలరాజైన బంగినపల్లి మామిడిలకు మార్కెట్లో అధిక ధర పలుకుతున్నదేది తెలిసిన విషయమే. ఇసుక నేలల్లోని తోటలను టన్ను 40 వేల రూపాయలు వంతున ధర పెట్టి మారు బేరం వ్యాపారులు ఫల సాయం కొనుగోలు చేస్తున్నారు. ఎర్రనేలలోని తోటలను తన్ను బంగినపల్లి కాయలకు 50 వేల రూపాయలు వంతెన లెక్కలు కట్టి ఫలసాయం కొంటున్నారు. విశేషమేమిటంటే ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లోని సముద్రతీరా ప్రాంతాలలోని మామిడి తోటల ఫలసాయం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే సముద్రతీరా ప్రాంతాల మామిడి తోటల్లో ఫలసాయం కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఇసుకనేలలోని మామిడి తోటలోని కాయలతో పోలిస్తే ఎర్ర నేలల్లోని కాయలు రుచి ,నాణ్యత ఎక్కువగా ఉంటాయి. గుడ్లూరు మండలంలోని చేవూరు, రావూరు ,ఏలూరుపాడు, తెట్టు గ్రామాల్లో మామిడి తోటలో ఉండగా ,ఉలవపాడు మండలంలోని కరేడు ,చాకిచెర్ల, రామాయపట్నం, మన్నేటికోటలో ఇసుక నేలల్లో తోటలు ఉన్నాయి.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి..

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతసుమారుగా 40 డిగ్రీల ఎండ తీవ్రత ఉంటుంది. మండలాల్లో తీవ్ర వడగాలులు వీస్తున్నా .ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉరుములతో కూడిన వర్షం పడేప్పుడు చెట్ల కింద ఉండరాదని వైద్య నిపుణులు చెబుతున్నారు**వడదెబ్బ లక్షణాలు** తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జర్వం కలిగియుండటం, మత్తునిద్ర, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు స్థానిక వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండండి. టీవి చూడండి, రేడియో వార్తలు వినండి, వార్తాపత్రికలు చదవండి. నెత్తికి టోపి పెట్టుకోండి లేదా రూమాలు కట్టుకోండి, తెలుపురంగు గల కాటన్ వస్త్రాలను ధరించండి. అదేవిధంగా మీ కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించండి.వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించండి. దాహం వేయకపోయిన తరుచుగా నీటిని తాగండి. ఉప్పుకలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ఎస్ కలిపిన నీటిని తాగవచ్చును.వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించండి.ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గాని , నిమ్మరసం గాని, కొబ్బరినీరు గాని తాగాలి.తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తలతిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుణ్ణి సంప్రదించండి.ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోండి. ఫ్యాను వాడండి. చల్లని నీరుతో స్నానం చేయండి. తక్కువ ఖర్చుతో కూడిన చల్లదనం కోసం ఇంటిపై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ ను ఉపయోగించండి. మేడపైన మొక్కలు, ఇంట్లో ని మొక్కలు (ఇండోర్ ప్లాంట్స్) భవనాన్ని చల్లగా ఉంచుతాయి. అదేవిదంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తేనె వంటి తీపిపదార్థాలు తీసుకొన కూడదు.శీతలపానీయాలు ఐస్ వంటివి తీసుకుంటే అనారోగ్యం ఏర్పడుతుంది. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో వంట చేయకుండా ఉండండి. వంట గది తలుపులు, కిటికీలను తీసి ఉంచి తగినంత గాలి వచ్చేవిదంగా చూసుకోండి. వడ దెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడువరాదు. దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదని. వైద్య నిపుణులు సూచించారు.

మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నివాళులు

ప్రజాశక్తి-కందుకూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ ఆదివారం పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ భారతదేశం సుసంపన్నం కావాలని దేశంలో వేళ్లూనుకొని పోయిన కుల అడ్డుగోడలు కూలిపోవాలని, భిన్న మతాలు నిలయమైన భారతదేశంలో మతసామరస్యం వర్ధిల్లాలని అంబేద్కర్ కన్న కలలు సాకారం కావాలంటే లౌకికవాదం, సామ్యవాద వర్ధిల్లితే దేశం అభివృద్ధి కావాలన్నారు. కేంద్రంలో బిజెపి, మోడీ ప్రభుత్వం మనిషి తినే ఆహారం పైన, మహిళలు ధరించే దుస్తులపైన ఆంక్షలు పెడుతూ మహిళలపై విష ప్రచారం సాగిస్తున్న ఘటనలు ఈ కాలంలో మనం చూస్తున్నామన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశాన్ని మనువాద సంస్కృతిలోకి వెళ్లనివ్వకుండా కాపాడుకోవాలన్నారు. సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రతిజ్ఞ పూనాలన్నారు. సిపిఎం మాజీ కౌన్సిలర్ నాదెండ్ల కోటేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు డి రామ్మూర్తి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా, టి వెంకట రావు, ఎస్ పవన్ కుమార్, మహిళా సంఘం నాయకులు ఎం వర్మ, సిఐటియు నాయకులు మహేష్, బాజీ, ఎస్కె అస్లాం, బి ఎం రాయుడు, బి శ్రీను పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలం, కంచరగుంట గ్రామానికి చెందిన మిడసల మల్లికార్జున, మహాలక్ష్మి దంపతుల కుమార్తెలు హరిత, హరిణి పెద్దపవని గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సంపాదించి కళాశాల ప్రథమ ర్యాంకర్లుగా నిలిచారు. హరిత బైపిసిలో 967 అత్యధిక మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. కవలలో రెండవ అమ్మాయి హరిణి ఎంపిసిలో 973 మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఇరువురు కళాశాలలో మొదటి ర్యాంకు సాధించి కళాశాల తోపాటు, తల్లిదండ్రులకు, వారి ఊరికి కూడా మంచి పేరు తీసుకొచ్చారని స్నేహితులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని సంతోష్ నగర్కు చెందిన షేక్ జలీల్ కుమార్తె షేక్ రెజా ఇబ్రీజ ప్రతిభ చూపించి ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణ మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక కందుకూరు శాఖ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఇలాగా ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, ఉర్దూ డి.ఐ, షేక్ హబీబుల్లా, ఖాజీ సయ్యద్, సయ్యద్ ఉస్మాన్, మొగల్ బేగ్, షేక్ నయాముల్లా, షేక్.ముజీబ్, జహంగీర్ మలాంగ్, అలంఖాన్, ఖాజా హుస్సేన్, జిలాని, ఉపాధ్యాయులు ఫయాజ్, రియాజ్, షేక్ మహబూబ్ బాషా, న్యాయవాది ముఖ్తియార్ కిషోర్, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-దుత్తలూరు : వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు ఆదివారం దుత్తలూరు బస్టాండ్ సెంటర్లో పోలీస్ స్టేషన్ సమీపాన చలివేంద్రాన్ని పంచాయితీ వాసులు ప్రముఖ పారిశ్రామికవేత్త నంబూరి రోశిరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పనిమీద తహశీల్దార్ కార్యాలయానికి, వివిధ కార్యాలయాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే మండల ప్రజలకు ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎండాకాలం పూర్తి అయ్యేంతవరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా రాజారెడ్డిపల్లి గ్రామస్తులకు ఎన్నో సేవా కార్యక్రమాల్ని చేసి ఆ గ్రామ ప్రజల మనస్సులో నిలిచిన ఏకైక వ్యక్తి నంబూరి రోశిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నేతలు ఆనా వెంగళరెడ్డి, అంద రామయ్య, బ్రహ్మేశ్వరం సర్పంచ్ మీనిగా సుబ్బరామయ్య, మండి హరిబాబు, టిడిపి నాయకులు శింగరయ్య వెంకటేశ్వర్ల రెడ్డి, బడే కొండారెడ్డి, చిన్నపరెడ్డి, వసిపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కంట్రంగుల దయాకర్ రెడ్డి, బాలమురళి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి- సీతారాంపురం : మండలంలోని పలు గ్రామాల్లో రూ.35 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిపి చింతలరెడ్డి పద్మావతి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్ ఫండ్ నిధుల్లో సంగారెడ్డి నగర్లో రూ.10 లక్షలు, బసవాపురం పల్లిలో రూ.10లక్షలు, బెదిసిపల్లెలో రూ.5 లక్షలు, నారాయణ పల్లెలో రూ.5 లక్షలు మారంరెడ్డి పల్లిలో రూ.5 లక్షలతో సిసి రోడ్లు, అదుగులు తాగునీటి పథకాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు మండల వైసిపి కన్వీనర్ చింతలరెడ్డి సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ దుర్గాప్రసాద్, వైసిపి నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, బాలినేని మాలయ్య, ఐకిడి బ్రహ్మయ్య, పొట్టి రామచంద్రయ్య, రేవాలి రమణయ్య, కలివెల సతీష్ కుమార్, దాసరి శ్రీనివాసులు, తమ్మిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఎఎస్పేట : మండలంలోని అనుసముద్రం గ్రామ పంచాయతీ నందగల వినాయక సెంటర్లో భారీ ఎత్తున అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని అంబేద్కర్ కమిటీ నాయకులు ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వినాయక సెంటర్లో, మొదటగా కేక్ కటింగ్ చేసి, జిల్లా నలుమూలల నుంచి విచ్చేస్తున్న వక్తలతో ఉపన్యాస కార్యక్రమం, తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలకు ఎఎస్పేట మండలంలోని ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నారు.

వైభవంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-అల్లూరు : విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో పొట్టెం శనివారం రాత్రి సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీరామ కళ్యాణ మహోత్సవాన్ని గ్రామంలో వైభవంగా నిర్వహించి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ధన్యాస శ్రీధర్, పొంతగాని శివకుమారయ్య, గడ్డం చెన్నకేశవులు, దారా మాలకొండయ్య, లేళ్లపల్లి వెంకట కిషోర్, గ్రామపెద్దలు చిన్నలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో భాజా భజంత్రీలు వేద నదాల కొల్లుకుంటూ నెమలి ఆటలు కోలాటాలు పండరి భజనలు రంగురంగు విద్యుత్ దీపాల అలంకరణలతో సాంప్రదాయ కార్యక్రమాల మధ్య అత్యంత వైభవంగా ఉత్సాహంలో ప్రత్యేక పూలపాలలతో ఎర్రబల్లిపాలెం నుండి ఊరేగింపుగా స్వామివారి ఆలయానికి తీసుకెళ్లారు. భక్తులకు ఎర్రబల్లిపాలెం భక్తులు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త గణపతి సురేంద్ర రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఎఎస్పేట - కసుమూరుకు బస్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఎఎస్పేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్ పేట నుంచి కసుమూరుకు ఎపిఎస్ ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని, డయల్ యువర్ డిఎం ద్వారా గతంలో ఎస్ఎఫ్ఐ మొరపెట్టుకున్నామని అది ఇంతవరకు సాధ్యం కాలేదని, ఎఎస్పేట గ్రామస్తులు, భక్తులు ప్రతిహరిక్షంగా వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపిఎస్ ఆర్టిసి డిఎం కరిముల్లాసాని ఈ సమస్యపై ఎన్నిసార్లు ఫోన్ కాల్ ద్వారా, డయల్ యువర్ డిఎం ద్వారా కాల్ చేసి చెప్పినా పై అధికారులకు తెలియజేస్తామని, ప్రజల సంక్షేమం సూచనలను విజ్ఞప్తులను పరిష్కరిస్తామని చెబుతున్నారే తప్ప ఇంతవరకు అది నెరవేరలేదని పేర్కొన్నారు. కసుమ కోవెల ఈ విషయంపై దయచేసి కసుమూరుకు పోయేందుకు బస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఆటోలో వెళ్లాలంటే చాలా అధికంగా వసూలు చేస్తున్నారని, దయచేసి తమ విజ్ఞప్తిని పరిశీలించాలని, గతంలో ఉన్న ఆ సర్వీస్ ను ఉదయం 6 గంటల 30 నిమిషాలకు ఉన్నదని, అదే సమయంలో వేసే చాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కావలిలో పోలీసుల రాజ్యాంగం

– మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి విమర్శ

మాట్లాడుతున్న రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో అధికార టిడిపి పోలీస్ రాజ్యాంగం నడిపిస్తోందని మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి నాయకులు కక్షతో వైసిపి కార్యకర్తల దాడులు చేస్తూ, దాడికి గురైన వారు కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్కు వెళితే తిరిగి వారిమీదే కౌంటర్ కేసులు పెడుతున్నారని, అదేమని అడిగితే తమకు చాలా ఒత్తిడులు ఉన్నాయని, తామేమీ చేయలేమని పోలీసులు చెప్పారని రామిరెడ్డి ఆరోపించారు. దగదర్తి మండలం యలమంచిపాడులో ఒక ముస్లిం వైసిపి నాయకుడి ఇంటి మీదకు టిడిపి నాయకులు వెళ్లి, దాడి చేసి, అతని చెవిని కోసేశారని ఆరోపించారు. బాధితుడు కంప్లైంట్ ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్కు వెళితే, పోలీసులు రివర్స్ కేసు పెట్టి, అదేమంటే తగువులెందుకు.. రాజీ పడమని చెప్పారన్నారు. కావలి నియోజకవర్గంలో తమకు వ్యతిరేకమని, మీడియాకు చెందిన ఒక దళితుడిపై 2, 3 కేసులు పెట్టి, రౌడీషీట్ ఓపెన్ చేయించి, మరో కేసు పెట్టి అతడిని అరెస్ట్ చేసేందుకు టిడిపి నాయకులు కుట్రలు పన్నుతున్నారని, బోగోలుకు చెందిన ఒక మహిళా విలేకరిపై 5 కేసులు పెట్టారని రామిరెడ్డి ఆరోపించారు. మీడియా వ్యక్తులు తమకు వ్యతిరేకంగా ఎలాంటి వార్తలు రాయకూడదని, సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టింగ్ లు పెట్టకూడదని భయపెట్టేందుకు, పోలీస్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. టిడిపి ఎంఎల్ఎ దగ్గర మీడియా ముసుగు వేసుకున్న ఒక బ్రోకర్ పోలీసులను నియంత్రిస్తున్నాడని విమర్శించారు. తమ కార్యకర్తలపై దాడి జరిగిందని, కేసు పెట్టాలని డి.ఎస్.పి. దగ్గరకు వెళితే తానేమీ చేయలేనని, సంబంధిత సి.ఐ. దగ్గరకు పోయి చెప్పుకోమన్నారని వాపోయారు. మీడియా బ్రోకర్కు పోలీసులు భయపడడం తానెప్పుడు చూడలేదన్నారు. దళిత మీడియా సోదరుడిని అరెస్ట్ చేసేందుకు ఒక దళిత సి.ఐ. 20మంది పోలీసులతో వెతుకుతున్నాడని, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో ముసునూరులో రూ.100కోట్లు స్కామ్లో పోలీసులనే మోసం చేసిన కుంభకోణం బయట పడితే, ఎం.ఎల్.ఎ. ఆ కేసును నీరు కార్చారని ఆరోపించారు. పెద్ద పెద్ద కేసులు పట్టించుకోకుండా, వాటిమీద దృష్టి పెట్టకుండా, న్యాయాన్ని పక్కదారి పట్టించి, వారిపై చిన్నచిన్న కేసులు పెట్టించి, వదిలేశారన్నారు. తమ కార్యకర్తలపై చిన్నచిన్న కేసులు పెట్టి, వారిపై రౌడీషీట్లు పెట్టిస్తున్నారన్నారు. సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, బోగోలు మండలం కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మాజీ ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కుందుర్తి కామయ్య కనపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి, దయాకర్ రెడ్డి, జి వి, షేక్.పార్థు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు మోపొద్దు : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట

సామాన్యులపై భారాలు మోపొద్దని, పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని బోగోలు మండల సిపిఎం శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఆదివారం బోగోలు సిపిఎం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల కోసం పని చేయడం లేదని, కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. గ్యాస్ ధర రూ.50 అదనంగా పెంచడం వల్ల, సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళల కోసం, సూపర్సిక్స్ పథకాలు అమలు చేస్తానని హామీనిచ్చిందని, ఈ హామీలను విస్మరించి, పరిపాలన చేస్తుందని విమర్శించారు. ఆ హామీలు అమలు చేయకపోగా, వచ్చిన వెంటనే ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.17వేల కోట్లు విద్యుత్ భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు పెంచినప్పుడు, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి బాదుడే.. బాదుడు.. కార్యక్రమం నిర్వహించిందని, మరి ఈ కూటమి ప్రభుత్వం ఇది బాదుడు కాదా అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం మాటచెప్పి మాట తప్పిందని, వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కడనూతల శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్కె అన్వర్ బాషా, సంఘం నాయకులు, ఎన్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి-కోవూరు : మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో ఉన్న చర్చిలో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు పిల్లలుమట్టలను చేత్తో పట్టుకొని క్రీస్తు గీతాలతో ఆలపిస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ ర్యాలీ కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

కాటన్ సంచులు అందజేస్తున్న జెవివి నాయకులు

కాటన్ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని రైతు బజార్ సెంటర్ వద్ద ఆదివారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'ఉచిత కాటన్ సంచులు పంపిణీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులు వాడకుండా గుడ్డ సంచులు వాడమని, అదేవిధంగా ఈ గుడ్డ సంచులను తీసుకొన్న ప్రజలు తమ ఇరుగుపొరుగు వారికి కూడా అందజేసి వారికి కూడా అవగాహన కల్పించాలని కోరారు. కూరగాయల మార్కెట్ లేదా ప్రొవిజన్ షాప్ కానీ వెళ్లేటప్పుడు ఈ గుడ్డ సంచులను తీసుకెళ్లడం 'అలవాటు' చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వేడి పదార్థాలు వేసిన సంచుల్లో రసాయనాలు కరిగి, మనం తినే ఆహార పదార్థాలలో కలిసితద్వారా కేన్సర్కు కూడా ప్లాస్టిక్ సంచులు కారణమవుతాయని తెలియజేశారు. భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందజేయడం ప్రతిఒక్క పౌరుని బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా గుడ్డ సంచులకు విరాళాలు అందజేసిన దాత సి.హెచ్. వి.రాజశేఖర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జెవివి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, ఎస్.కె. ఖాదర్ బాషా, శ్రీకర్ల. వెంకయ్య, మీకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆర్.దిలీప్ కుమార్, విజయభారతి ట్రస్ట్ అధ్యక్షులు కిరణ్, జెవివి సహాయ కార్యదర్శి గాదిరెడ్డి.మురళీకృష్ణ, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, జెవివి కార్యవర్గ సభ్యులు అమెరిశెట్టి. హజరతయ్య, దామిశెట్టి.బాల సురేంద్రనాథ్, మండవ. వెంకట రమణయ్య, కె.జాన్, ఎస్. రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో వర్షం

– హడలిపోయిన మామిడి వ్యాపారులు, రైతులు

ప్రజాశక్తి-కందుకూరు

హఠాత్తుగా చెలరేగిన గాలివానతో మామిడి తోటల వ్యాపారులకు వణుకు పుట్టింది. కందుకూరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం ఐదారు గంటల మధ్య పెద్ద పెట్టిన గాలులు వీచాయి. ఆ వెంటనే కొద్దిపాటి వర్షం కురిసింది. కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో గాలులు వీచ్చాయి. అరగంట పాటు వచ్చిన గాలుల వల్ల మామిడి చెట్లలో స్వల్పంగా కాయలు రాలాయి. గాలి వీచ్చినప్పుడు కి ఒక పదును వర్షం కురిస్తే మామిడి తోటలకు ప్రయోజనం కలుగుతుందని రైతులు, వ్యాపారులు భావించారు. అయితే కొద్దిపాటి జల్లులు తప్ప నియోజకవర్గంలో ఎక్కడ చెప్పుకోదగిన వర్షం కురవలేదు. వర్షం కురిస్తే మామిడికాయలు లావుగా ఊరే అవకాశాలు ఉంటాయి. నియోజకవర్గంలోని అత్యధిక మామిడి తోటలు మెట్ట ప్రాంతంలో ఉన్నాయి. కేవలం 20శాతం తోటలకు మాత్రమే సాగునీటి వసతివుంది. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల అప్పటికప్పుడు పడే మేఘాల వల్లే ఈ గాలి వానలు చేలరేగాయి. కొన్ని మామిడి తోటల్లో ఇప్పుడు కాయలు కోతకు దగ్గర దశలో ఉన్నాయి. వాతావరణ పరిస్థితుల వల్ల పదేపదే గాలివానలు చెల్లరేగితే మామిడి తోటలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈ వానల వల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఆదివారం రాత్రి విద్యుత్ సరఫరాకు కొంతసేపు అంతరాయం కలిగింది. కందుకూరు పట్టణంలో గంటసేపటికే విద్యుత్తు సరఫరా పునరుద్ధరించినప్పటికీ మండల కేంద్రమైన ఉలవపాడు వంటి చోట్ల రాత్రి 8 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

వక్ఫ్చట్ట సవరణను రద్దు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని నేషనల్ ఫంక్షన్స్ హాల్లో వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని కోరుతూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ న్యాయవాది కె వి శేషరెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం వక్ఫ్ భూములను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పగించడానికి వక్ఫ్చట్టం అడ్డంగా ఉన్నది కావున ఉన్న చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దేశంలో రైల్వే తర్వాత అధిక ఆస్తులు ఉన్నది కేవలం వక్ఫ్బోర్డుకు ఉందన్నారు. మసీదులకు, మద్రసలకు, ఈద్గాలకు, దర్గాలకు ఆస్తులు, భూములను అనేక మంది వక్ఫ్ (దానం) ఇచ్చారని వాటిని లాగుకొనే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్చట్ట సవరణ చేస్తుందన్నారు. ఈ దేశం లౌకికదేశం కావున అన్నిమతాలు సామరస్యంతో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. మైనారిటీల మీద జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, డాక్టర్ సుబ్బారాయుడు, రైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్, మస్తాన్, ఆవాజ్ నాయకులు ఇఫ్తిఖర్, సలీం అన్ని మసీదుల హఫీసాబ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్పేట : ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో వక్ఫ్బోర్డు చట్టం అమలైందని, అది ముస్లిం మైనారిటీలకు చాలా నష్టదాయకమని మండల సిపిఎం కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల ఆస్తులలో హిందువులను సభ్యులుగా చేర్చడం, మతసామరస్యానికి వ్యతిరేకమైనదని తెలిపారు. రాజ్యాంగానికి కూడా అది చాలా వ్యతిరేకమైందన్నారు. కావున ఈ బిల్లును సవరించి, ఆ చట్టాన్ని రద్దు చేసి 1995వ సంవత్సరంలో విడుదల చేసిన చట్టాన్ని అమలు చేయాలన్నారు. ముస్లిం మైనారిటీ ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రధాన అజెండాతో, వచ్చే గురువారం ఉదయం 10 గంటలకు దర్గా సెంటర్ నుండి స్థానిక మండల తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామని, ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్తో కలిసి పాల్గొంటానని, కావున ఈ కార్యక్రమానికి మైనారిటీ సోదరుల మతసామరస్యాన్ని కోరుకునే ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ ఆధ్వర్యంలో కావలిలోని రెడ్క్రాస్ భవన ఆవరణలో ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సిఇఒ సీతారామ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంటి ఆరోగ్య సమస్యలకు సీనియర్ నేత్ర వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కావలి మండలం పరిసర గ్రామాల నుంచి వచ్చిన 185 మంది కంటి జబ్బులతో బాధపడే వారికి పరీక్షలను ఉచితంగా నిర్వహించి 75 మందికి ఉచితంగా మందులు పంపిణీ 60 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 50 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలలోనే ప్రతి మండల కేంద్రాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి వ్యాధులతో బాధపడే వారికి ఉచితంగా చికిత్స చేయించడం జరుగుతుందని తెలిపారు. నేత్ర సమస్యలతో బాధపడేవారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, హరినారప రెడ్డి, ప్రసాద్, ట్రస్ట్ ఎఒ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది వినోద్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యం చేస్తున్న డాక్టర్లు

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-దుత్తలూరు

శ్రీ కోదండ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేతా శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు పాల్గొన్నారు. దుత్తలూరు మండలం రెడ్లదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో గత రెండు రోజులుగా విశిష్ట పూజలు అర్చక బృందంచే నిర్వహించారు. మూడవరోజు ఆదివారం శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిఖర ప్రతిష్ట చేసి కలశానికి కుంభాభిషేకం నిర్వహించారు. ధన ధాన్యాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మండల నాయకులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఎమ్మెల్యే దంపతులను శాలువాలు పూల మాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దంపతులిద్దరూ మాల మార్పిడి చేసుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ రెడ్లదిన్నె గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ఉండేలా గురువారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీ కూర్తి రవీంద్ర బాబు, మాజీ జెడ్పిటిసి చిదర్ల మల్లికార్జున, సీనియర్ నాయకులు లెక్కల వెంగళరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

‘శ్రీ శ్రీనివాస’ విద్యార్థులకు ఎంఎల్ఎ అభినందనలు

ప్రజాశక్తి-కావలి

ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, కావలి కీర్తి ప్రతిష్టలను పెంచిన శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజీ విద్యార్థులను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అభినందించారు. అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులు ఆదివారం కావలి ఎంఎల్ఎను కలిశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 991/1000 మార్కులతో ద్వితీయ స్థానంలో, కావలి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్.కె. సోనియా సుల్తానాను, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు బి.చైతన్య 464/470, ఐ.రీతుప్రియలను 464/470, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయ గిరి నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య కుమారుడు క్రాంతికుమార్ – పరిమళ దంపతులకు ఎంఎల్ఎ దంపతులు కాకర్ల సురేష్ ప్రవీణ ఆశీర్వాదాలు అందించారు. పట్టణంలోని ఆవుల రమణారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన మహోత్సవంలో ఆదివారం ఎంఎల్ఎ దంపతులు పాల్గొన్నారు. నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించిన అనంతరం నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో కలిగిరి మండలం నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

వేసవిలో ప్రజలకు తాగునీటి దాహార్తిని తీర్చేందుకు టిడిపి సీనియర్ నేత పోతిరెడ్డి పాలెం నివాసి తిరుమూరు అశోక్ రెడ్డి దాతృత్వంలో మజ్జిగ చలివేంద్రంను ఆదివారం సాలు చింతలు వద్ద ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు వెసులు బాటు కోసం ప్రతి నిత్యం మజ్జిగ, మంచి నీరు చలివేంద్రంను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో హైటెక్ ఫార్మా అధినేత ఎన్ వి రెడ్డి, స్థానిక ఎంపిటిసి యద్దల పూడి నాగరాజు, జీవి నాగరాజు, తొట్టెంపూడి వెంకయ్య, కొల్ల మధుసూదన్ రెడ్డి, కొల్ల ఆదిశేషరెడ్డి, యద్దల పూడి గోపి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని నర్రవాడ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామీణ అభివృద్ధి పథకం కింద విద్యుత్ పనులు జరుగుతున్న కారణంగా సోమవారం నర్రవాడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని 11.కె వి విద్యుత్ ఫీడర్లకు ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎ.ఇ. వెంకట సుబ్బయ్య ఆదివారం తెలిపారు. ప్రజలు విద్యుత్ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

చెంచురామయ్య స్ఫూర్తితో సాగుదాం..

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

మాజీ ఎంఎల్ఎ, తాలుకా అధ్యక్షులు చెంచురామయ్య స్ఫూర్తితో ముందుకు నడుస్తూ ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ పరిధిలోని చెంచురామయ్య నగర్లోని చెంచలబాబు అతిథిభవనంలో ఆదివారం గండిపాలెం రిజర్వాయర్ సాధనకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పొన్నుబోయిన చెంచురామయ్య 23వ వర్ధంతి కార్యక్రమం ఆయన కుమారుడు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్పి చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా దివంగత నేత మాజీ ఎంఎల్ఎ పొన్నుబోయిన చెంచురామయ్య చిత్రపటానికి పూలఃమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ అందరికీ ఆదర్శనీయులు పొన్నుబోయిన చెంచురామయ్య అన్నారు. ఆయన స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు నడిచి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. సుమారు 50 సంవత్సరాల క్రితం బీసీ నాయకుడు ఎంఎల్ఏగా గెలుపొంది మెట్ట ప్రాంతంపై అసెంబ్లీలో గళం విప్పి గండిపాలెం రిజర్వాయర్ను సాధించారు అంటే చాలా గొప్ప విషయమన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కేబినెట్లోకి రమ్మని ఆహ్వానించిన, తనకు మంత్రి పదవి వద్దు.. తాను వరి అన్నం తింటున్నానని, తమప్రాంత ప్రజలు సంగటి తింటున్నారని, విశాలమైన భూభాగం కలిగినప్పటికీ తాగునీరు లేక అలమటిస్తున్నారని తెలిపారన్నారు. గండిపాలెం రిజర్వాయర్, నక్కలగండి, బసి నేనిపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని పట్టుబట్టి ఆ కాలంలోనే ఇరిగేషన్ ప్రాజెక్టులో సాధించిన నేతగా రైతన్నల గుండెల్లో స్థిరంగా నిలిచి ఉన్నారని తెలిపారు. అటువంటి నేత వర్ధంతిని జరుపుకోవడం, ఆ కార్యక్రమంలో పాల్గొనడం, ఈ సభలో ఆయన కుమారుడు ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఆయన విగ్రహాలను గండిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టు వద్ద, ఉదయగిరిలోని ట్యాంక్ బండ్పై ఏర్పాటు చేసుకొని ఆయనను స్మరించుకోవాల న్నారు. ఉదయగిరి అభివృద్ధి పదంలో నడవాలంటే టిడిపి జెండా ఉదయగిరి కోటపై రెపరెపలాడుతూనే ఉండాలన్నారు. అంతకు ముందు మాజీ జెడ్పి చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ నాటి కాలంలో తమ తండ్రి చెంచు రామయ్య, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతంపై అసెంబ్లీలో గళం విప్పారని, ఉదయగిరి అభివృద్ధి కాకర్లతోనే సాధ్యమన్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సామాన్యుడి వలె అందరితో కలిసిపోతూ ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అని కొనియాడారు. ముందుగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఎస్ కే రియాజ్, నల్లిపోగు రాజా, నల్లిపోగు నరసింహులు, చీకటి రవీంద్రబాబు, బుజ్జం వెంకటకృష్ణారెడ్డి, గూడా నరసారెడ్డి, డేగ మధు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్లో ప్రభుత్వ కళాశాలల ప్రతిభ

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని ఎపి మోడల్ స్కూల్, నందిపాడు కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. దుత్తలూరు ఎపి మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం ఎంపిసి పరీక్షలో సత్తా చాటిన వైష్ణవి 454 మార్కులు, శరణ్య 333 మార్కులు, సిఇసిలో భారతి 370, ఎంపిసి నందు అఖిల 362 మార్కులు వచ్చాయని పాఠశాల ప్రిన్సిపల్ జే.సైమన్ రావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు మీసాల లిఖిత ఎంపీసీలో 955, బైపిసి నందు ఎస్తేరు 945, సిఇసిలో కే.రాజేశ్వరి 860 మార్కులు వచ్చాయని తెలిపారు. నందిపాడు కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 31 మందికి 30 మంది విద్యార్థులు పాసయ్యారని నందిపాడు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ అంజనీ దేవి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి జివి.శ్రీజకు 422 మార్కులు, వి.సమీరాకు 402 మార్కులు వచ్చాయని తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 25 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కె.గురుచిన్మయి 924, పి.కా మాక్షి 893 మార్కులు వచ్చాయని తెలిపారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలం వైస్ ఎంపిపి దేవనబోయిన మధు కుమారుడు దేవనబోయిన కీయాన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా పామూరులోని పువ్వాడి మినీకళ్యాణ మండపంలో పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు హాజరై కియాన్సును ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ దంపతులు నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పోకా మహేశ్వరరావు, పొద మాధవరావు, నల్లగొర్ల వెంగళరావు, అరికొండ వెంకటరత్నం, మనం కొండలరావు, తదితర నాయకులు కీయాన్సును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.